రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పోలవరం గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల గ్రామంలో గడపగడపకు మన కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా ఆ గ్రామస్తులు సిమెంటు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను కలిసి విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. గ్రామ వైసిపి సీనియర్ నాయకులు నెమలిదిన్నె సుబ్బారెడ్డి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముతికేపల్లి కృష్ణారెడ్డి, సన్నపురెడ్డి వెంగళరెడ్డి, మిట్ట సుబ్బారెడ్డి, కొనతం అంజిరెడ్డి, చల్ల అంజయ్య ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

పేదలకు మరిన్ని సేవలు చేసేందుకే డీజేఆర్ ట్రస్టు కృషి

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్

విశాలాంధ్ర-ఒంగోలు : పేద ప్రజలకు మరిన్ని సేవలు చేసేందుకే డిజెఆర్ ట్రస్టు ప్రారంభిస్తున్నట్లు టిడిపి ఒంగోలు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు.స్థానిక దామచర్ల జనార్దన్ నివాసం నందు వారి చేతుల మీదగా డిజెఆర్ ట్రస్టును బుధవారం ప్రారంభించారు. దామచర్ల మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా మరింత పేద ప్రజలకు సేవ చేయుటకు, ఈ ట్రస్ట్ ద్వారా ముందుకు పోవటకు కొంత మంది ట్రస్టస్ గా ఏర్పడి ఏర్పాటు చేశామన్నారు. ట్రస్టీలుగా నిడమానూరి పావని, గోరంట్ల అనురాధ, మల్లినేని కోటేశ్వరరావు, షైక్ అరిఫ, బెజవాడ మురళి, కోటపురి చిరంజీవి, పెద్దిశెట్టి వరలక్ష్మి, జమ్మల హరికృష్ణ మరియు కుర్రా అయ్యప కలిసి ఏర్పాటు చేశారు.

గణతంత్ర దినోత్సవ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గణతంత్ర దినోత్సవ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలపై బుధవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని చెప్పారు. అతిథులను ఆహ్వానించడంలో ప్రోటోకాల్ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. సీటింగ్, స్టాల్స్ ఏర్పాటు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు తీసుకువచ్చి అనంతరం వారిని ఇంటికి చేర్చడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఆయా శాఖలలో సాధించిన విజయాలను తెలియజేసేలా శకటాలను రూపొందించాలని చెప్పారు. పెరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శన అనంతరం శకటాలు నగరంలోను ప్రదర్శించేలా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాలోని దూరప్రాంత విద్యార్థులు కూడా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డీఆర్ఓ బి చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

ఆధార్ అప్‌డేషన్ కోసం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ వివరాలు అప్‌డేట్ చేసు కోవడానికి ఈ నెల 19,20, 21,23,24 తేదీలో క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉండేలా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు. సచివాలయాల ద్వారా సేవలు అందించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో కొనసాగుతుందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. ఉద్యోగ లందరూ ఫేస్ యాప్ ద్వారా హాజరు వేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు. చూడ చక్కని గ్రామాలు ఆవిష్కృతమయ్యేలా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్, పాఠశాలల్లో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శీనారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్‌అలి, సీపీఓ వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ ఎస్ఈ కొండయ్య, ఇరిగేషన్ ఎస్ఈ లక్ష్మారెడ్డి, మత్స్యశాఖ జెడి చంద్రశేఖర్‌రెడ్డి, మెప్మా పీడీ రవికుమార్, పరిశ్రమల శాఖ జీఎం మధు సూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-చీమకుర్తి : వైయస్సార్‌సిపి ప్రభుత్వంలో ప్రజల ముంగిటికే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతు న్నాయని సంత నూతల పాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్ నందుగల 8,9 వార్డులలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి మాజీ శాసనసభ్యులు బూ చేపల్లి శివప్రసాద్‌రెడ్డిలతో కలసి నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సచివాలయం సిబ్బంది ద్వారా అందుతున్నాయని బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కలిసి గడపగడపకు పర్యటించారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు అందచేస్తుందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చా రన్నారు. తొలత జిల్లా పరిషత్ చైర్పర్సన్‌కు వెంకాయమ్మను టిజెఆర్ సుధాకర్ బాబును దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని వార్డు కౌన్సిలర్లు మహిళా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు.

వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

డీఎస్పీ కిషోర్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణం మరియు మండల పరిధిలో గత 15 రోజులుగా పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ పలు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని ఎట్టకేలకు మార్కాపురం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ డాక్టర్ యమ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామముకు చెందిన మినిగ పెద్ద యోగయ్యగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి సుమారు రూ.5 లక్షల విలువగల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డు డిఎస్పీ కిషోర్ కుమార్ అందజేసి, ప్రశంసించారు. ఈ సమావేశంలో సిఐ.యమ్. భీమా నాయక్, ఎస్‌ఐ ఏ శశికుమార్, టు టౌన్, ఎస్‌ఐ సువర్ణ పాల్గొన్నారు.

ఘరానా దొంగకు రిమాండ్

పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-కంభం : ఓ ఘరానా దొంగను పోలీసులు కటకటాల పాలు చేశారు. తాళాలు వేసిన ఇల్లనే టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడే గత నేరచరిత్ర కలిగిన దొంగను రిమాండ్‌కు తరలించామని జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ కంభం పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ కేసుని చేదించడానికి అడిషనల్ ఎస్పీ (క్రైమ్) మార్కాపురం డిఎస్పీల పర్యవేక్షణలో గిద్దలూరు సిఐ, వారి సిబ్బందితో ఒక స్పెషల్ టీంని ఏర్పాటు చెయ్యగా ఈ టీం అన్ని కోణాలలో దర్యాప్తు చేశారు. పోలీసులు విచారణలో బాగంగా పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం వలన ఫిర్యాది ఇంటి యందు కింద అద్దెకు ఉంటున్న పటాన్ ఖాదర్ బాష అను వ్యక్తికి గతంలో నేర స్వభావం ఉండటం వలన అతని కదలికలపై నిఘా ఉంచి అతనిని మంగళవారం రాత్రి గిద్దలూరు పట్టణంలోని కుమ్మరాం కట్ట వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. అతని వద్ద నుండి 9,20,000 విలువ గల సుమారు 230 గ్రాముల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ దొంగతనం కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన వారిని ఎస్పీ అభినందించారు.

ఉద్యోగుల ముఖ హాజరుకు అవస్థలు

హాజరు వేసుకోవటానికి ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ ఉద్యోగుల రెండో విడత ముఖ హాజరు ప్రక్రియతో ఉద్యోగులు నానా వస్తువులు పడుతున్నారు. ఈ నెల 1న తొలి విడతగా జిల్లా కేంద్రాల్లోని హెచ్వోడీలు ఇతర ఉద్యోగులు ముఖ హాజరును ప్రారంభించారు. కాగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ఉద్యోగులకు మంగళవారం నుంచి ముఖ హాజరు ప్రారంభమైంది. బుధవారము సాయంకాలము ముఖ హాజరు వేసుకోవడంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ హాజరు యాప్ను ఉద్యోగులు డౌన్లోడ్ చేసుకున్న సర్వర్ పని చేయకపోవడం ఇతర సాంకేతిక కారణాల వల్ల ముఖ హాజరు వేసుకోవటంలో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు చేరుకున్న ఉద్యోగులు ముఖ హజరు వేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించిన మధ్యాహ్నమైన హాజరు వేసుకోవడానికి కుస్తీలు పడుతున్నట్లు సమాచారం. ముఖ హాజరు వేసుకున్న సర్వర్ నుంచి మెసేజ్‌లు రాకపోవడంతో హాజరు పడిందా లేదని ఉద్యోగులు అయోమయంలో ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి ముఖ హాజరు యాప్ సక్రమంగా పనిచేసే విధంగా చొరవ చూపాలని ఉద్యోగులు కోరుతున్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్

- వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి
- అన్ని గ్రామాల్లో రక్తదానాలు, అన్నదానాలు, సేవా కార్యక్రమాలు

మాజీ ముఖ్యమంత్రి, సినీ నటులు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని జిల్లా వ్యాపితంగా అన్ని గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం కార్యకర్తలతో పాటుగా, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్ని గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని ప్రాంతాలలో రక్తదానాలు, అన్నదానాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు ఎన్టీఆర్ యుగపురుషుడని, కారణజన్ముడని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చేసిన పలు సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా కొనియాడారు.

ఒంగోలు

మార్కాపురం

పామూరు :

విశాలాంధ్ర - ఒంగోలు : జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఒంగోలు నియోజక వర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో జనార్దన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ నటుడుగానే కాకుండా ముఖ్యమంత్రిగా తనదైన శైలిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు. ఇప్పటికీ చాలా మంది ఇళ్లలో ఎన్టీఆర్ ఫోటోలు కృష్ణుడుగా, రాముడుగా దర్శనమిస్తూనే ఉంటాయన్నారు. పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్కాగృహాల నిర్మాణం, మండల వ్యవస్థ వంటి అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నేటికీ కొనసాగటమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా వీటిని అమలు చేయటం రాజకీయ వేత్తగా ఆయన ముందు చూపుకు నిదర్శనమన్నారు ఎన్టీఆర్ నెలకొల్పిన తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు రావటమే తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ముందున్న ప్రస్తుత కర్తవ్యమన్నారు. తిరిగి తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావటమే ఎన్టీఆర్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది రక్తాన్ని దానం చేశారు. అనంతరం అద్దంకి బస్టాండ్‌లోని పొనుగుపాటి కోటేశ్వరరావు, ఎన్టీఆర్,మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపాలనగర్ లోని తిరుపతమ్మ గుడివద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తూర్పు కమ్మపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహాలక్ష్మీ గుడి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆ తర్వాత అంజయ్యరోడ్డులో, చెన్నకేశవస్వామి లేఅవుట్‌లో గల ఎన్టీఆర్ పార్కు వద్దగల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రగతి నగర్‌లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఫ్లైఓవర్ కింద గల ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, తెలుగుతల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత 60 అడుగుల రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వెంకటేశ్వర కాలనీలో అనాధ పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, వైవీ సుబ్బారావు, శ్రీనివాస రావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, దయినేని ధర్మా, బండారు మదన్, కొఠారి రాము, టి. అనంతమ్మ, టి.అరుణ, పొదిలి శ్రీనివాసరావు, పోలవరపు వెంకట్రామయ్య, నల్లమోతు గంగాధర్, ద్వారబాకులు శ్రీనివాస రెడ్డి, జంపని రామచంద్ర గౌడ్, గెనం సుబ్బారావు, పిల్లుట్ల సుధాకర్, ఆర్ల వెంకట రత్నం, కె.కుసుమ కుమారి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, టీవీ శ్రీరామ్ మూర్తి, కొల్లిపల్లి సురేష్, పెద్ద శెట్టి వరలక్ష్మి చంద్ర, చండి శ్యామ్, పగిడి రాములు, గుర్రాల రాజు విమల్, కపిల్ భాషా, గోన మేరీ రత్నకుమారి, నల్లమోతు రమేష్, తిప్పర్ల రవితేజ తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

పేదల పాలిటి దైవం ఎన్టీఆర్

- ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పామూరు : పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించి పేదల దైవముగా నిలిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి దక్కిందని కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలములోని చిలంకూరు, వీరభద్రపురం, పోట్లగుడూర్, కొత్తపల్లి, కంబాలదిన్నె పామూరు తదితర గ్రామాలలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా టిడిపి జెండాలు ఎగరేసి ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘన నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కంబాలదిన్నె, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని టిడిపి కార్యకర్తలు ను ఉత్తేజపరిచారు. కంబాలదిన్నె గ్రామంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, మన్నం రమణయ్య, డోలా శేషాద్రి, పందిటి హరీష్, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, షేక్ కాజా రంతుల్ల, షేక్ గౌస్ బాషా, హుస్సేన్ రావు యాదవ్, పాలపర్తి వెంకటే శ్వర్లు, టీవీ కే.సుబ్బారావు, కొనిజేటి సుభాషిని, ఓరుగంటి సుబ్బమ్మ, మద్దిశెట్టి రమాదేవి, ఆర్ఆర్ రఫీ, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు

విశాలాంధ్ర-రాచర్ల : మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాచర్లలోని పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పది అడుగుల ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యామా సంజయ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు సొంతం కళ్యాణ్‌రెడ్డి, ఐ.టిడిపి అధ్యక్షుడు సనావుల్లా ఖాన్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సాయి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తలపాటి దివాకర్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చక్రి యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన రాజశేఖర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని దీన్నే మీద ఎన్టీఆర్ కాలనీ వద్ద తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమము బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ బి.సి సెల్ నాయకులు కే.సెల్వం, టిడిపి సీనియర్ నాయకులు గోగినేని ఆంజనేయులు, బాపట్ల పార్లమెంట్ యస్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనువాసరావు, నల్లూరి భాస్కర్‌రావు మండల ఎస్సీ సెల్ నాయకులు నాగమల్లేశ్వరరావు, గ్రామ యువ నాయకులు పిన్నిక శ్రీకాంత్, కొంజేటి రామకృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మార్కాపురం : అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నాడు తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఆరు మాసాలలోనే అధికారంలోకి వచ్చిన గొప్ప నేత ఎన్టీ రామారావు అని ఆయన నేటికి కూడా పేద ప్రజల ఆరాధ్య దైవంగా కొలువై ఉన్నారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు అన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు బుధవారం పట్టణంలో జరిగాయి. టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మస్తానయ్య, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ పార్టీ సెక్రటరీ కొప్పుల శ్రీనివాసులు, పార్టీ నాయకులు పఠాన్ హుసేన్‌ఖాన్, సయ్యద్ గఫార్, మునిసిపల్ కౌన్సిలర్లు వై నారాయణరెడ్డి, నాలి కొండయ్యలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవా పురస్కారం

విశాలాంధ్ర-ఒంగోలు : శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్ భాషలను ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గుల్లకమ్మ సామాజిక ,సాంస్కృతిక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సేవా పురస్కారం అందజేసి సత్కరించారు. ముఖ్య అతిథి ఐటీసీ కాంట్రాక్టర్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ శివం ఫౌండేషన్, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వందలాది మందికి సహాయ సహకారాలు అందిస్తూ, వేలాది మందికి కడుపు నింపుతూ ఒంగోలు నగరంలో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గొల్లపూడి శ్రీహరిని సర్దార్ భాషలను అభినందించారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం గ్రామములో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి శేషయ్య మరియు చీకటి వెంకట సుబ్బయ్య, రామకృష్ణ, ఆకుపాటి శీను, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంటులో మొదటి బహుమతి గెలుపొందిన వారికి కొప్పురంగమోహన్ ఆర్ఎంపి జనసేన నాయకులు చేతుల మీదుగా 20116రూపాయలు అందచేయడం జరిగింది. అలానే రెండవ బహుమతి గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన టీంకు నందనవనం గ్రామ పార్టీ అధ్యక్షులు కావేరి శేషయ్య మరియు హనుమంతునిపాడు మండల కాపునాడు ఉపాధ్యక్షులు పెంచిక రామకృష్ణ చేతుల మీదుగా 15116 రూపాయలు బహుమతిగా అందచేయడం జరిగింది.అలానే మూడోవ బహుమతి గెలుపొందిన నందనవనం టీం సభ్యులకు పాపిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య 10116 రూపాయలు విరాళంగా వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, బాల నారాయణ యాదవ్, యలనాటి కోటయ్య,షేక్ జిలాని,కనకరాజు,నాగూరి కోటయ్య,మరియు నందనవనం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోమవారిపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-బేస్తవారిపేట : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇద్దేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని సోమవారిపేట గ్రామంలో బుధవారం గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి గత మూడున్నర ఏళ్లుగా జగన్‌రెడ్డి హయాంలో తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. గత మూడున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచేశారన్నారు. జగన్ అవినీతి దాహానికి రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు కూడా జే ట్యాక్స్ భయంతో ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహ యాదవ్, జె.బి.కె.పురం ఎంపీటీసీ పూనూరు భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల విశ్వనాధం, క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రాము, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, పోలిశెట్టి సుబ్రమణ్యం, చింతలబోయిన సుబ్రమణ్యం, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ రషీద్, నియోజకవర్గ ముస్లిం నాయకులు షేక్ సుల్తాన్, నియోజకవర్గ బీసీ నాయకులు నల్లకాల్వ శేషయ్య, పార్లమెంట్ బీసీ సాధికార కమిటీ సభ్యులు రోషన్ బాబు, బూత్ కన్వీనర్లు సందు కాశీ రమేష్, అవ్వారి రామకృష్ణ, బైరగాని శంకర్, మట్టిమల్ల అనిల్ కుమార్, కంచి సురేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామపంచాయతీలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించా లని ఈవోపీఆర్డి పి ఓబులేసు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఓబులేసు మాట్లాడుతూ మార్చి 15వ తేదీ లోపల నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయా లన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు కార్య దర్శులు దృష్టి సారించాలన్నారు. ప్రజల నుండి స్పందనలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యకార్మికులు సేకరి స్తున్న తడి పొడి చెత్తను డంపింగ్ యార్డ్‌లో వేరువేరుగా వేసి ఎండబెట్టి వర్మీ కంపోస్టు ఎరువులుగా తయారు చేయించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఆ ఎరువులను విక్రయించి వాటి ద్వారా వచ్చిన నగదును గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలన్నారు.

తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు మరువలేము

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని మండల టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం బేస్తవారిపేటలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన అడుగు జాడల్లోనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నడుస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, రాము, సైదులు, సందు రమేష్, రషీద్, బాషా, రోషన్ బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దక్షిణ భారత ఉత్తమ ఖోఖో ఆటగాడిగా సీఈసీ విద్యార్థి

విశాలాంధ్ర-పీసీపల్లి : దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖోఖో టోర్నీలో ఉత్తమ ఆటగాడిగా చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. ఈ నెల 9 నుంచి 12 వరకు జేఎన్టీయూకే ఆధ్వర్యంలో కాకినాడలో దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరిల నుంచి 78 జట్లు పాల్గొన్నాయి. జేఎన్టీయూకే తరపున చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏ.శివారెడ్డి, వి.ఏడుకొండలరెడ్డి ప్రాతినిధ్య వహించారు. తుది పోరులో జేఎన్టీయూకే జట్టు అను జట్లు తలపడ్డాయి. ఈ పోరులో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన శివారెడ్డి, ఏడుకొండలురెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి జట్టును విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాదు ఈ టోర్నీ మొత్తానికి ఉత్తమ ఆటగాడిగా శివారెడ్డి ఎంపికయ్యారు. దక్షిణ భారతదేశ స్థాయిలో మొదటి స్థానం జేఎన్టీయూకే జట్టుకు రాగా ద్వితీయ సానం ఏఎన్యూ జట్టు, తృతీయ స్థానం మంగళూరు జట్టు, నాలుగవ స్థానం దావనగిరి యూనివర్సిటీ జట్లు కైవసం చేసుకున్నాయి. ఫిబ్రవరిలో మీరిట్‌లో జరిగే అఖిల భారత స్థాయి సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీల్లో దక్షిణ భారతదేశ నుంచి జేఎన్టీయూకె జట్టు పాల్గొంటుంది. కళాశాలలో బుధవారం జరిగిన అభినందన కార్యక్రమంలో క్రీడాకారులు ఏ.శివారెడ్డి, వి.ఏడుకొండలరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్, పిడి కే.శ్రీనివాసరావు, ఎంబీఏ హెచ్‌ఓడి ప్రకాష్ రాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, యాజమాన్యం అభినందించారు. ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఇద్దరు ఆటగాళ్లు జేఎన్టీయూకే జట్టుకు ప్రాతినిధ్యం వహించటం వీరిలో శివారెడ్డి దక్షిణ భారత దేశ స్థాయిలో ఉత్తమ ఆటగాడిగా నిలవడం గర్వకారణం అన్నారు. అఖిల భారత స్థాయిలో జరిగే విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొని అక్కడ కూడా సత్తా చాటి విజేతలుగా నిలవాలని ఆకాంక్షిం చారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కంభం : ప్రకాశం జిల్లా గిద్దలూరులో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహి ంచారు. ఈ రక్తదాన శిబిరంలో కంభం మండల టీడిపి 5వ వార్డ్ మెంబర్ షేక్ ఇబ్రహీం, రక్తదానం చేశారు. టిడిపి ఇన్చార్జ్ అశోక్‌రెడ్డి ఇబ్రహీంను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగు తమ్ముళ్లు రక్తదానాన్ని చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి ఇన్చార్జ్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేటికీ అన్ని రాజకీయ పార్టీలు అనుసరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు, బాష పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీడీపీ విజయానికి పాటుపడాలి

మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి నడుం బిగించాలని మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్చార్జ్ బిఎన్ విజయ్ కుమార్ కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం జరిగిన ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అధ్యక్షత వహించారు., ముందుగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ డాక్టర్ మన్నం సింగయ్య విగ్రహాలకు బిఎన్ విజయ్ కుమార్ మద్దినేని హరిబాబు బొమ్మినేని రామాంజనేయులు సిరిపురపు రుద్రయ్య వివరం గోవిందయ్య తన్నీరు శ్రీనివాసరావు రంప తోటి అంకారావు చెరుకూరి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ జవహర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 25 మంది రక్తదానం చేశారు. విజయకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతో పాటుపడ్డారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. మొదట విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి ఇటీవల మండలంలో మృతి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలకు సభలో ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ పార్టీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు , మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవిలత, నాగులప్పలపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు, మహిళ నాయకురాలు ఎస్ ఝాన్సీ కే పద్మ టీడీపీ నాయకులు బొడ్డు శంకర్ మాదాల శ్రీనివాసరావు, పి నారాయణ స్వామి చౌదరి, మార్పుడి జనార్ధన్, సాదినేని శ్రీరామ మూర్తి, పొన్నం భాస్కరరావు, దావులూరి అనిల్ కుమార్ అబ్బూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేశం గర్వించే నాయకుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలకు అన్ని సంక్షేమ పథకాలు అందించిన నేత నందమూరి తారక రామారావు అని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నే రవీంద్ర మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాలను శాసించి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహా నేత అని హితవు పలికారు. సమాజమే దేవా లయం, ప్రజలే దేవుళ్లని నినదించిన మహాను భావుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశ రాజకీయాల్లోనే తొలిసారిగా సంక్షేమ రాజ్యానికి బాటలు పరిచారన్నారు. టీడీపీ యర్ర గొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో మంత్రి ఆదిమూలపు సురేష్ అభివృద్ధి ఏం చేయలేదన్నారు. మంత్రి సురేష్‌ను నియోజకవర్గం ప్రజలు గెలిపిస్తున్నా ప్రజలకు ఏమి చేయలేదన్నారు. మార్కాపురం జిల్లాగా సాధించలేక పోయారని విమర్శించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా టీడీపీ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం అన్నధానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రుల ఆత్మగౌరవం ఎన్టీఆర్

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని ఎల్‌కోట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దాదా మాట్లాడుతూ రామారావు బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గని చిన్న వెంకటేశ్వర్లు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోమరోలు క్రీడాకారులు

విశాలాంధ్ర-కొమరోలు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఒంగోలు మున్సిపల్ హైస్కూల్లో బుధవారము జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొమరోలు విద్యార్థిని విద్యార్థులు సత్తా చాటారు. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అండర్ 17 విభాగంలో ఎడమకంటి వెన్నెల షాట్ పుట్‌లో మొదటి స్థానము, కొమరోలు సరేంద్ర లాంగ్ జంప్ లో మొదటి స్థానము, 200 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానము, పెనుగొండ రామవెంకట రామ జస్వంత్ 800 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానము, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 14 విభాగంలో ఎడమ కంటివైష్ణవి షాట్ పుట్ లో మొదటి స్థానము, లక్కమనేని విజయేంద్రనాయుడు డిస్క్ త్రోలో మొదటి స్థానం సాధించారు. వీరు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఎంపికలలో పాల్గొనుటకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల తల్లితండ్రి కమిటీ చైర్మన్ ఎం.స్రవంతి వ్యాయామ ఉపాధ్యాయులు కదిరెపోగు విజయకుమార్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, రికార్డ్ అసిస్టెంట్ సాంబ శివా రావు, మరియు సెటిల్ కోచ్ హెపస్ర, రాజా అభినందించారు.

సినీ,రాజకీయ జీవితంలో తిరుగులేని ఎన్టీఆర్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ ఓబులేసు యన్‌టిఆర్ సేవలను కొనియాడారు. అటు రాజకీయంలో సినిమా రంగంలో తిరుగులేని ముద్ర వేశారని అన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాకర్ల కోటయ్య, మాజీ తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ శనగా నారాయణరెడ్డి, మాజి సర్పంచ్ వేముల క్రిష్టయ్య, మాజీ యంపీటీసీ యిదేమ్మ, గజ్జవల్లి బాష్కరరావు, కోలుకులూరి కూమార్, కుడుముల లాలయ్య, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీజేఆర్ వైద్యశాలలో మహిళకు అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక డిజెఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఓ మహిళకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ప్రాణదానం చేశారు. పట్టణంలోని రాజా నగర్‌లో నివాసం ఉంటున్న గృహిణి షేక్ ఖాసింబి గత 8 ఏళ్లుగా కడుపునొప్పితో బాధపడుతుంది. దీంతో పాటు ఆమె కడుపు పరిమాణం కూడా పెరుగుతూ వస్తోంది. హైదరా బాదు, విజయవాడ, గుంటూరులోని పలు వైద్యశాలలో చూపించుకుంది. వైద్య పరీక్షలు నిర్వహించిన అక్కడి వైద్యులు కడుపులో ఎడమవైపు ఉండే ప్లీహం పరిమాణం అనూహ్యంగా పెరుగుతుందని గుర్తించారు. ఈ అరుదైన శస్త్ర చికిత్సకు రూ.1.50 లక్షలు అవుతుందని, తమవద్ద తగిన సౌకర్యాలు లేవని చెప్పారు. ఆర్థిక స్తోమత లేని ఖాసింబి కడుపు నొప్పితో అలాగే బాధ పడుతూ ఇంటి వద్దే కాలం వెలదీస్తూ వచ్చింది. ఆమె గిద్దలూరులోని డిజిఆర్ మల్టీ స్పెషాలిటీ స్పెషాలిటీ వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ దగడ హరినాథ్ రెడ్డిని ఆశ్రయించింది. తన పరిస్థితిని తెలియజేసింది. డాక్టర్ హరినాథ్‌రెడ్డి పర్యవేక్షణలో కర్నూలులోని కిమ్స్ వైద్యశాలకు చెందిన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ కన్సల్టెంట్ గ్యాస్ట్రో మరియు బేరియాట్రిక్ సర్జన్ షేక్ వసీం హసన్ రాజా ఖాసింబిని నెలరోజుల పాటు అబ్జర్వేషన్లో పెట్టి మందులను అందజేశారు. తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్యులు షేక్ వసీం హసన్ రాజా,మత్తు వైద్యులు శివ నాయక్ బృందం కాసింబికి అరుదైన శస్త్ర చికిత్స చేసి ఆమె ప్లీహంను తొలగించారు. సాధారణంగా ప్లీహం 12 సెంటీమీటర్లు పరిమాణం ఉంటుంది. ఖాసింబి కడుపులోని ప్లీహం 34 సెంటీమీటర్ల పొడవు ఉండడంతో పాటు నాలుగున్నర కేజీల బరువు ఉంది. గిద్దలూరు పంటి మారుమూల ప్రాంతంలోని డిజిఆర్ వైద్యశాలలోని వైద్యుల బృందం నాలుగు గంటలకు పైగా శ్రమించి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అరుదైన శస్త్ర చికిత్సను ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చేశారు. ప్రస్తుతం ఖాసింబి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఖాసింబీ ప్రాణాలు కాపాడిన వైద్యుల బృందానికి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పామూరు : యువకులలో ఐక్యత, దేహదారుఢ్యముతో పాటు మానసిక విల్లాసంనకు క్రీడలు దోహదపడతాయని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలములోని గుమ్మనంపాడులో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన టికెట్ పోటీలలో విజేతలకు బుధవారం ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గెలు పోటములతో సంబంధం లేకుండా యువకులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొల్లా మాల్యాద్రి చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ కాజా రహమతుల్లా, పువ్వాడి రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాల అమల్లో ఆదర్శనీయుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అందరికీ ఆదర్శప్రాయులని దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు బ్రహ్మం చౌదరి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూలు చల్లుతూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లో పార్టీని రాష్ట్రంలో అధికారంలో తెచ్చిన ఘనత, తదుపరి రాష్ట్రంలో గుర్తుండిపోయే రెండు రూపాయలు కిలో బియ్యం, నిరు పేదలకు పక్కా గృహాలు, ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు, తదితర పనులతో చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. రాబోయే 2024వ సంవత్సరం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి చంద్రబాబును సీఎంగా చూడాలని వారు కోరారు. తదుపరి తూర్పు గంగవరం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని భారీ అన్నదాన కార్యక్రమం ప్రారం భించారు. ఈ కార్యక్రమాల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల రెడ్డి, జిల్లా కార్యవర్గ కార్యదర్శులు మానం రమేష్ బాబు, వల్లభనేని సుబ్బయ్య, ఎస్ కొండారెడ్డి, బీసీ సంఘం నాయకులు పిన్నిక రమేష్, సుబ్బారెడ్డి, గురువారెడ్డి, ఐ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకటరావు, విద్యాసాగరు, శివ నాగిరెడ్డి, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే మీరా మొహిద్దిన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు, మండల మైనార్టీ సెల్ నాయకులు అన్వర్ భాష, ఎస్‌కె కాసిం సైదా, డాని, స్వామి దాసు, నాగార్జునరెడ్డి, అంజిరెడ్డి, నరసింహారావు, గాడిపర్తి లక్ష్మీనారాయణ, రామయ్య, ఆదినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

ఎస్సై సంపత్ కుమార్

విశాలాంధ్ర-ముండ్లమూరు : రోడ్డు ప్రమాదాల నివారణకు క ట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ అన్నారు. స్థానిక ముండ్లమూరు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాల నివారనే లక్ష్యంగా రెడ్ జోన్ ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచుతామన్నారు. వాహనదారులకు కౌన్సి లింగ్ నిర్వహించి భద్రత చర్యల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై వివరించడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నివారిస్తామన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

మద్దిపాడులోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఎన్ విజయకుమార్, టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, సినీ నటులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను తెలుగు తమ్ముళ్లు, అభిమానులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా టిడిపి శ్రేణులు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించేవారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఒక మాదిరిగా జరిగాయి. అయితే ఈసారి వర్ధంతిని గతంలో మాదిరిగా మళ్లీ భారీగా నిర్వహించేలా ఎక్కడో అక్కడ కార్యకర్తలు సన్నాహాలు చేశారు. మండల పరిధిలోని మద్దిపాడు, నందిపాడు, దొడ్డవరం, సీతారాంపురం గుళ్లాపల్లి, మల్లవరం, వెల్లంపల్లి, కొలచనకోట, బసవన్నపాలెం, ఇనమన మెళ్ళూరు, పెదకొత్తపల్లి, లింగంగుంట తదితర గ్రామాలలో టిడిపి శ్రేణులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక మండల కేంద్రంలోని శ్రీ నట రాజా కళా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన తారక రామారావు 27వ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా సంతనూతలపాడు టీడీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ అతిథులుగా మండలం టిడిపి అధ్యక్షులు మండవ జయంత్బాబు, మాజీ ఏఎంసి చైర్మన్ మ0డవ రంగారావు పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరామారావు సినీ రంగ ప్రవేశం, తదుపరి రాజకీయాలు, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అమలు ప్రస్తుత రాజకీయ పరిణామాలు పలు అంశాలపై మాట్లాడటం జరిగింది. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పలువురు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి మాజీ ఏఎంసీ డైరెక్టర్ ముత్తనపల్లి రామలింగం, ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బ వరపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరావు బీసీ సెల్ అధ్యక్షులు సుద్దపల్లి అనిల్, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

మహనీయుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-చీరాల : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పరిపాలనపరమైన మార్పులుచేసి పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, కిలోబియ్యం రెండు రూపాయలు, జనతావస్త్రాలు వంటి పథకాలు ఎన్నో అమలు చేశారని రాయలసీమ ప్రాంతాల్లో మంచినీరు అందించిన ఘనత ఎన్టీ రామారావు కె దక్కు తుందని టీడీపీ చీరాల ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాలలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజిముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ఇరవై ఏడవ వర్ధంతి సందరరేగా టీడీపీ ఇంచార్జి ఎంఎం కొండయ్య, రాష్ట్ర కార్యదర్శి నాతాని వెంకటేశ్వరరావులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ నేడు ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారు తిరుపతి తిరుమల దేవస్థాన కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని,అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇరు వర్గాల ఘర్షణ : ఆరుగురి అరెస్టు

సీఐ సుధాకర్ రావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని కాట్రగుంట పంచాయతీలో గల వెంగళపల్లి ఎస్సీ కాలనీలో తాళ్లూరు ప్రకాశం తాళ్లూరు దేవదానం కుటుంబాల మధ్య ఉన్న మనస్పర్ధలు కారణంగా తరచూ చిన్న చిన్న గొడవలు పడుతూ కక్షలు పెంచుకొని 11వ తేదీ రాత్రి ఇరువర్గాల ఘర్షణలో మొత్తం 12 మందికి గాయాలయ్యాయి. వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. వారిలో తాళ్లూరు వినోద్ అనే యువకుడు తలకు తీవ్ర గాయాలై ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతు మృతి చెందిన సంఘటనలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పొదిలి సిఐ సుధాకర్‌రావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొనకనమిట్లపోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంగళపల్లి గ్రామానికి చెందిన మేకలు ఎలమంద మేకల ఏసేబు గొంగటి దేవసహాయం గొంగటి ఎస్ గేల్ తాళ్లూరి బెన్నీ గొంగటి ప్రభుదాసులను బుధవారం గొట్లగట్టు పెట్రోల్ బంకు వద్ద అదుపులోకి తీసు కున్నామన్నారు. వారిని పొదిలి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలో అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపనున్నట్లు సీఐ తెలి పారు. సిఐతో పాటు ఎస్ఐ ఫణి భూషణ్ సిబ్బంది ఉన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వరకు వినిపించి, తెలుగు రాష్ట్ర ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, బడుగు బలహీనవర్గాల కోసం పాటుపడి,పేదల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వెనుకబడిన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుంది అని అన్నారు. అనంతరం లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 104 మంది నందమూరి అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన తెలుగు తమ్ముళ్లకు అశోక్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-దొనకొండ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహా నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని స్థానిక టిడిపి మండలాధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి జోహార్.. ఎన్‌టిఆర్ అంటూ నినదించారు. శివకోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టిని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఎన్.టి.రామారావు భౌతికంగా దూరమై ఏళ్ళ గడిచినా ప్రజల్లో గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనకు అహోర్నిషలు కష్టించే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకునేలా అందరం కలిసి పని చేయాలంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మోడి వెంకటేశ్వర్లు, కొమ్మతోటి సుబ్బారావు, కామేపల్లి చెంచయ్య, ఎగ్గోని యల్లారెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, తోహిద్, ఎస్.నాగసుబ్బారెడ్డి, పి.సత్యానందం, తోట కోటేశ్వరరావు, బొందల చిన్నమరియదాసు, బిఏ సైరస్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే అధిక దిగుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు : వ్యవసాయ శాఖ ద్వారా సిఫార్సు చేయబడిన ఎరువుల వాడకాన్ని కొంతమేర ఉపయోగిస్తూ ఇబ్బడి ముబ్బడిగా ఎరువుల వాడకాన్ని తగ్గించినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో బుధవారం పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా సిఫార్సు చేయబడిన నత్రజని, భాస్వరం, పొటాష్, కలిగిన ఎరువులను తగిన మోతాదులో మాత్రమే ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు నాయక్, వెంకట్రావు, వెంకట్రామిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం హనుమంతునిపాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు సందర్భంగా హనుమంతునిపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన మరియు మండల టీడీపీ నాయకులందరూ కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మురహరి నరసయ్య, ఘునాథ్ కాశిరెడ్డి, ఆర్.టి.ఆర్, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, కోటపాటి శేషయ్య,గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, బాల నారాయణ యాదవ్, బలసాని కోటయ్య, యలనాటి కోటయ్య, మాసే పోగు ఎర్రయ్య, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, కొప్పుల బాల, చిన్నపరెడ్డి అంకిరెడ్డి, గుమ్మా చిన్న కొండయ్య, కాటేపల్లి ఆవులయ్య, బ్రహ్మారెడ్డి, ఆంధ్ర కనకరాజు, అచ్చయ్య, గంట హరినాద్‌రెడ్డి, రామలింగారెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-యద్దనపూడి : ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. యద్దనపూడిలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలూరులో రావిపాటి సీతయ్య, పూనూరులో గ్రామ టిడిపి అధ్యక్షులు ఈరపనేని వాసు, అనంతవరంలో గుదే తారక రామారావు, సూరవరపుపల్లెలో కోయ సతీష్, గన్నవరంలో మండల టిడిపి అధ్యక్షులు రంగయ్య చౌదరి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొరటాల వంశీకృష్ణ, బత్తుల కోటేశ్వరరావు, నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు, షేక్ బాజీ, సూరిశెట్టి శ్రీనివాసరావు, పత్తిపాటి వేణుబాబు,, బట్టు శ్రీనివాసరావు, పాలపర్తి వీరాస్వామి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

యుగ పురుషుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 27 వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పిడతల నిమిలయ్య అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అభివృద్ధి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం పూలమాలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ వినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడతల నిమిలయ్య మాట్లాడుతూ సగటు మనిషి కోసం సరికొత్త రాజకీయాలకు నాంది పలికిన సంచలన నాయకుడని మహా మనిషిని కిలో రెండు రూపాయల బియ్యం ఇచ్చిన ఘనుడని యుగపురుషుడని ఎన్టీఆర్‌ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పరిష్కరించుకొని బుధవారం వెలిగండ్లలోని ప్రవేట్ హాస్పిటల్ నందు జిల్లా ఎస్సీ సెల్ నాయకులు యద్దనపూడి సాల్మన్ రాజ్ తన సొంత ఖర్చులతో ఇబ్బంది పడుతున్న రోగులకు బ్రెడ్ పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాలను ప్రజలకు పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావుని ముఖ్యమంత్రి అంటే ప్రజలతో సంబంధాలు కలిగిన వ్యక్తి ప్రజల మనసును దోచుకున్న శక్తి ఎన్టీఆర్ అని అటువంటి నాయకులు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి, మండల ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, బొప్పరాజు లక్ష్మీనారాయణ, కీశర రమణారెడ్డి, మేకల పుల్లారెడ్డి, రామయ్య అంకయ్య, మాల్యాద్రి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు మరువలేనని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎన్టీఆర్ విగ్రహానికి గజ మాల వేసి27వ ఎన్టీఆర్‌కి ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలు ఎన్నటికీ మరవలేని రాజకీయాలను ప్రజలకు పరిచయం చేసిన గొప్ప వ్యక్తి తారక రామారావుని పరిపాలనను ప్రజలకు చేరువచేసి అన్ని వర్గాల ప్రజలకు మార్గ నిర్దేశం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యద్దనపూడి సాల్మన్ రాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి, కొండు భాస్కర్ రెడ్డి, చందా బాలకాశిరెడ్డి, వెన్న రమణారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, గోన ప్రతాప్, గౌడ కట్ల హరికృష్ణ, కీసర రమారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తగరం ఇమ్మానియేల్, బొప్పరాజు లక్ష్మీనారాయణ బండి శీను, కొండయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోలకు పోలీస్ నంబర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి సర్కిల్ పరిధిలోని ఆటోలన్నింటికీ పోలీసు వారి నెంబర్లను ఏర్పాటు చేసినట్లు పొదిలి సీఐ సుధాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఆటో యజమానులకు పోలీస్ వారి నెంబర్లను ఇచ్చి ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటోలకు నెంబర్లు ఇవ్వడం వలన ఆటోవాలాలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఆటోలు ఏర్పాటు చేసిన వారిని త్వరలో గుర్తించవచ్చు అన్నారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు పొరపాటున ఏవైనా వస్తువులు మరిచినా నంబర్లు గుర్తు పెట్టుకున్నట్లయితే వెంటనే వారికి ఫోన్ చేసి వాటిని పొందవచ్చు అన్నారు. ఆటోవాలాలు పోలీసువారి నిబంధనలకు అతిక్రమించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. సీఐతో పాటు ఎస్సై ఫణి భూషణ్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అట్టహాసంగా నాంది ప్రస్తాపన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానాల నిర్మాణాలలో భాగంగా బుధవారం శీలంవారిపల్లి గ్రామంలో నాంది కార్యక్రమాలకు అంకురార్పణ చేసారు. మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ఆధ్యాత్మికతకు లోటు లేకుండా ప్రజలలో ఆధ్యాత్మిక పరంగా ఆలోచనా భావాలు పెంపొందించేందుకు సిఎస్ పురం, కోవిలంపాడు గ్రామాల మధ్యలో మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం సమీపంలో తన సొంత నిధులతో పూనుకున్నారు. నాంది ప్రస్తావనలో భాగంగా ఆలయాల నిర్మాణ ప్రదేశంలో వేద పండితులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ దైనందిన యాంత్రిక పరమైన జీవనంలో సమాజంలో ఉండే వారికి దైవ ఆధ్యాత్మికతను పెంపొందించి తద్వారా మనిషిలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలి ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని వ్యాప్తి చెందేందుకు ఈ నూతన దేవాలయాల నిర్మాణ కార్యక్రమం ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమరావతి గ్రౌండ్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కనిగిరి కమ్యూనిటీ ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మారుతి, చిన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

టీడీపీ ఇన్‌చార్జి బీఎన్ విజయకుమార్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని సంతనూతలపాడు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బియన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్బంగా నాగులప్పలపాడు కూడలిలో వర్ధంతి వేడుకలు టిడిపి నాయకుల ఘనంగా నిర్వహించారు. బియన్ విజయ్ కుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో వర్ధంతి వేడుకలను బుధవారం వివిధ గ్రామాల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల వర ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ యస్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనువాసరావు, బాపట్ల పార్లమెంట్ బి.సి సెల్ అధ్యక్షుడు సెల్వం, కనగాల శ్రీనివాసరావు, పీకా బైరేగి, టి జాన్సన్, ఎం మురళి, రవి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పరిష్కరించుకొని చెర్లోపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి బుధవారం పాల్గొని వృద్ధులకు పేదవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు ఎన్టీ రామారావు సేవలు ఎన్నటికీ మరువలేమని కొనియాడారు.

ఆయాల పోస్టులకు ముఖాముఖి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న ఒక అంగన్వాడీ కార్యకర్త, పది అంగన్వాడి సహాయకుల పోస్టులకు బుధవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి. కనిగిరి ప్రాజెక్టు పరిధిలో మూడు అంగన్వాడి సహాయకుల, వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడి కార్యకర్త, తాళ్లూరు ప్రాజెక్టు పరిధిలో మూడు అంగన్వాడి సహాయకుల, తర్లపాడు ప్రాజెక్టు పరిధిలో రెండు అంగన్వాడీ సహాయకుల, కొండపి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో రెండు అంగన్వాడి సహాయకుల పోస్టులకు 26 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ అధికారి కిడారి సందీప్ కుమార్, ఐసిడిఎస్ పిడి వై ధనలక్ష్మి, సిడిపిఓలు వై. సంగీతలక్ష్మి, సిహెచ్ భారతి, పద్మావతి, మాధవి లత, పార్వతి పాల్గొని ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

కళా రంగం ఒక మహా కడలి

విశాలాంధ్ర-యద్దనపూడి : కళా రంగం ఒక మహా కడలి లాంటిదని దానిలో ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాల్సిన చానా ఉంటది అని సన్మాన గ్రహీత ఊట్ల బుడ్డయ్య చౌదరి అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న నాటిక పోటీలకు నటులు దర్శకులు ఊట్ల బుడ్డయ్య చౌదరి, అంబటి రామకృష్ణ, బుద్దాల వెంకట రామారావు, జవ్వాది దాశరధి శ్రీనివాస్‌లు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. కార్యక్రమానికి కందిమళ్ళ సాంబశివరావు సభాధ్యక్షుతో వహించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు గుదే పాండురంగారావు బుడ్డయ్య చౌదరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలంలో టైరుబండ్ల పైన నాటకాలు వేసే వాళ్ళమని అప్పటి రోజుల్లో కరెంటు లేకపోవటంతో పెట్రోల్ మాస్ లైట్లు ఉపయోగించే వాళ్ళమని, రాజీనామా నాటకాన్ని 87 సార్లు ప్రదర్శన నిర్వహించామని అన్నారు. నందమూరి తారక రామారావు సందరరేగా సన్మానం పొందటం ఎంతో ఆనందంగా ఉందని చౌదరి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కళను బతికించండి. కళ ఎక్కడ ఉంటే ఆ గ్రామం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రప్రజంగా ఆ రోజుల్లో నటనాలయం నాటికను ప్రదర్శించటం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం రాతిలో తేమ, అతీతం, యాది, నాటికలు ప్రదర్శన జరగా ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఈశ్వర ప్రసాద్ గుదే హరి ప్రసాద్ రావు గుదే వెంకట సుబ్బారావు గుదే శ్రీనివాసరావు గుదే తారక రామారావు మద్దినేని జయ రామకృష్ణ కొరటాల వంశీకృష్ణ రావి శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షణ నిర్వహించారు.

తెలుగు నేలపై ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర-మార్టూరు : తెలుగు నేలపై ఎన్టీఆర్ ది చెరగని సంతకం అని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహా విష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ప్రపంచవ్యాప్తంగా ధ్వనించిందన్నారు. పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి, ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాల వారిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దారన్నారు. ప్రజా రంజక పాలన చేసి చూపిన దార్శనికుడు ఎన్టీఆర్ అన్నారు. పరిపాలనా పరంగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న చంద్రబాబు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. 40 ఏళ్లుగా అధికారంలో ఉన్న లేకున్నా పసుపు జెండా గౌరవం తగ్గకుండా పార్టీ కోసం కృషి చేస్తున్న నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో టిడిపి ఘన విజయాలు సాధిస్తుందన్నారు. రానున్న రోజుల్లో చరిత్రను తిరగరాసేలా ప్రజా తీర్పు ఉండబోతుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. ధనార్జనే ధ్యేయంగా అక్రమ వ్యాపారాలు చేస్తూ పేదల రక్తాన్ని పీలుస్తున్నారన్నారు. పాలనను గాలికి వదిలి ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని మండి పడ్డారు. ఘోరమైన రాజకీయాలు చేస్తూ..ప్రజల హక్కులను హరిస్తూ బ్రిటిష్ కాలం నాటి చట్టాలను అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్ పవన్ కళ్యాణ్ సభలకు జనాలు రాకుండా అడ్డుకట్ట వేసేందుకు బ్రిటిష్ కాలం నాటి చెల్లని చీకటి జీఓలను అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్వంసకర పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళి :

తొలుత ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి గజ మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరి మార్టూరు వినాయకుడు టెంపుల్ వద్ద పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి కూరగాయల మార్కెట్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేశారు. మార్కెట్ మీదుగా అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి తూర్పు బజార్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తొండెపు ఆదినారాయణ, పార్టీ సీనియర్ నాయకులు బండి నాగేశ్వరరావు, కామేపల్లి హరిబాబు, పోపూరి శ్రీనివాసరావు, షేక్ రజాక్, మార్టూరు పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్ధన్, పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, బ్రహ్మం, శివరాత్రి శ్రీను, ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి

విశాలాంధ్ర-మద్దిపాడు : ప్రతి సమస్యను గ్రామ స్థాయిలోనే గుర్తించి ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఎంపీపీ వాకా అరుణ -కోటిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక మండల పరిషత్ సమావేశ హాలు నందు మండల పరిషత్ సమావేశాని ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి హాజరైనటువంటి ఆయా శాఖ అధికారుల శాఖ పురోగతి, అభివృద్ధి పథకాలు, ప్రస్తుతం నడుస్తున్న సంక్షేమ ఫలాలు గురించి వివరించడం జరిగింది. జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు దొడ్డవరప్పాడు గ్రామ సర్పంచి బెజవాడ శ్రీరామ్ మూర్తి(రాము) వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 104 వాహనం ద్వార గ్రామాలలో నిర్వహించే సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామ సచివాలయం వద్ద మాత్రమే వాహనాలు ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారని మండలంలోని పలు గ్రామపంచాయతీలో విలీనమైనటువంటి గ్రామాలు ఉండగా ఆయా గ్రామాలలో వైద్య సేవలు అందించట్లేదని సభా పూర్వకంగా వైద్య సిబ్బందిని అడగడం జరిగింది. గతంలో కూడా అనేకమార్లు ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన కూడా పట్టించుకొనట్లేదని అధ్యక్షులు వారికి విన్నవించారు. ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తరగతిన సమస్యను పరిష్కరిస్తామని శాఖ అధికారులు విన్నవించారు. రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నప్పుడు మల్లవరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ చిన్నమల్లవరం గ్రామస్తులకు స్మశాన వాటిక సమస్య ఉన్నట్లు తాసిల్దార్ లక్ష్మీనారాయణ దృష్టికి గ్రామ సర్పంచ్ నారా వెంకటసుబ్బారెడ్డి తీసుకురావడం జరిగింది. అయితే తాసిల్దార్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటిక సమస్యల పరిశీలించేందుకు క ృషి చేస్తుందని దీనిలో భాగంగా భూసేకరణ కూడా నిర్వహించినట్లు ఆయన వివరణ ఇచ్చారు. అదే క్రమంలో ఏడు గుండ్ల పాడు గ్రామ సర్పంచ్ శిల్పా సౌందర్య మాట్లాడుతూ తమ గ్రామంలో చిరంజీవి అనే వ్యక్తి అక్రమంగా నిర్మాణాలు చేపట్టి గ్రామస్తులకు సమస్యగా మారారని పంచాయతీ కూడా పన్నులు చెల్లించకుండా అధికారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తన ఉన్నట్లు సభ పూర్వకంగా తెలియజేయడమైనది. దీనిపై తాసిల్దార్ లక్ష్మీనారాయణ స్పందించి గత 40 సంవత్సరాలుగా లేబిట్ సంబంధించినటు వంటి రికార్డులు లేనందువలన తగిన చర్యలు చేపట్టలేక పోతున్నామని తమ గ్రామంలోని ఆ లేబిట్ తాలూకా డాక్యుమెంట్స్ ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని సభ పూర్వకంగా తెలియజేయడమైనది. పంచాయతీ రాజ్ శాఖ సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న సందరరేలో వైస్ ఎంపీపీ వెంకట్రావు జాతీయ రహదారి నుంచి తమ గ్రామానికి గత సంవత్సర కిందట తారు రోడ్డు నిర్మాణం విషయమై లెవెలింగ్ చేసేరే కానీ రోడ్డు నిర్మాణం చేపట్టలేదని అడుగుగా ఆర్ అండ్ బి నుంచి పిఆర్‌కు ఆ రోడ్డు బదిలీ అయినట్లు నిధులు లేకపోవడం వల్ల చేపట్టలేకపోయామని అధికారుల విన్నవించగా నిధులు లేనప్పుడు ఉన్న నిధులతోనే ప్యాచ్ వర్క్ చేసినట్లయితే ఇబ్బంది ఉండేది కాదు కదా అని సభాపూర్వకంగా ప్రశ్నించడంతో పంచాయతీరాజ్ అధికారులు సమాధానం చెప్పలేక మాట దాటేసే ప్రయత్నం చేయడం జరిగింది. సభకు హాజరైనటువంటి ప్రతినిధులు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రావాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలపగా గతంలో పని చేసినటువంటి పనులకే బిల్లులు కాలేదని మేము ఏమి పనులు చేయగలం అంటూ సభాపూర్వకంగా వ్యతిరేక నినాదాలు చేయడం జరిగింది. వైస్ ఎంపీపీ వెంకట్రావు గ్రామాలలోని ప్రజలకు ఎదురుగానే మామూలే తిట్టే పరిస్థితి ఏర్పడిందని దీని వలన పార్టీకి అవమానకరమైనటువంటి విధానమని అధికారులు తమ తీరును మార్చుకోవాలన్నారు.

జీ తెలుగులో సరికొత్త కథాంశంతో 'శుభస్య శీఘ్రం'

విశాలాంధ్ర - ఒంగోలు : ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్‌తో భిన్నమైన సీరియల్స్‌తో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న 'జీ తెలుగు'. ఛానల్ కొత్తదనం నిండిన కామెడీ, డాన్స్, సింగింగ్ షోలు, ఆసక్తికర మలుపులతో సాగుతున్న సీరియల్స్ టెలివిజన్ రంగంలో దూసుకుపోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. అదే ఉత్సాహంతో నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అంటూ మరో కొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకి రాబోతోందన్నారు. ఇది ఆర్థిక అసమానతలు, ఆత్మాభిమానం మధ్య జరిగే సంఘర్షణగా తెరకెక్కుతున్న ప్రేమకథ అన్నారు. మహేష్ బాబు- కృష్ణప్రియ ప్రధాన పాత్రలలో నటించిన 'శుభస్య శీఘ్రం' ఈ నెల 23 నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు ప్రసారం కానుందని చెప్పారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పీసీపల్లి ఎస్ఐ ఏ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-పీసిపల్లి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు నిర్వహించినా ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగేశ్వరావు హెచ్చరించారు. పెద చెర్లోపల్లి గ్రామ పంచాయతీలోని విజయనగర్ కాలనీలో బుధవారం బాల్యవివాహం నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో ఐసిడియస్ సూపెర్వైజర్ స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్తో కలిసి బాలిక ఇంటికి వెళ్లి బాలిక తల్లిదండ్రులకు ఎస్ఐ ఏ నాగేశ్వరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. జరగబోయే పెళ్లిని నిలుపుదల చేసారు. ప్రభుత్వాలు బాల్య వివాహలపై కఠినమైన చట్టాలు తీసుకొని వచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటివరైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు. అమ్మాయి కనీస వయసు 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరవాతనే వివాహాలు జరిపించాలని కఠిన నిభందన ఉందని ఎవరైనా అతిక్రమించి తెలిసి తెలియని వయసులో పిల్లలకి వివాహాలు జరిపించి జీవితాలు నాశనం చేయవద్దని తల్లిదండ్రులని కోరారు. మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్టు దృష్టికి వస్తే పోలీసులకు ఐసిడిఎస్ ఎన్జిఓలకి లేదా 1098 హెల్ప్ లైన్‌కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ధనలక్ష్మి సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ జి వాణిప్రియరెడ్డి అంగన్వాడీ వర్కర్ మల్లేశ్వరి శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కరుణ ఆశ్రమ వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : మానవత్వం ఉంటే సాటి మనిషికి ఎలాంటి సాయం చేయటానికి ఆస్తులు అవసరం లేదని మానవత్వం ఉంటే చాలు అని నిరూపించుకున్న వ్యక్తులు ఎందరో ఉన్నారు. అలాంటి వారిలో కురిసేడు గ్రామంలో మానవత్వం చాటుకున్న లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న మూలకాల భవాని సుబ్బారావు పడమట వీరాయపాలెం గ్రామంలో ఉన్న కరుణ వృద్ధుల ఆశ్రమాన్ని బుధవారం సందర్శించారు. ఆశ్రమంలోని వృద్ధులకు అవసర మైన దుస్తులు పండ్లు పంపిణీ చేసి ఆశ్రమ డైరెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలయ్య ఏనుగంటి గోపి మేకల రాంబాబు షేక్ హుస్సేన్ టీవీ9 5 మండల రిపోర్టర్ తోట కోటిలింగం కోరంగి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ నరసింహారావు బదిలీ

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు మండల పరిధి పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి నరసింహారావును జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ బదిలీ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి ఎస్సైగా విధులను నిర్వహిస్తున్న బి నరసింహారావును ఒంగోలు విఆర్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా ఒంగోలులోని డిసిఆర్‌బిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ కుమార్‌ను తాళ్లూరు ఎస్సైగా నియమించారు. ఇరువురు రెండు రోజుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేసి నూతన ఎస్సైగా ప్రేమ కుమార్ విధుల్లో చేరతారని విశ్వసనీయ సమాచారం.